



తిరుమల విద్యాసంస్థల అధినేతకు అభినందన

ప్రజాశక్తి - శంఖవరం


అభినందిస్తున్న దేవస్థానం అధికారులు

తిరుమల విద్యాసంస్థల అధినేత తిరుమలరావును అన్నవరం దేవస్థానం అధికారులు అభినందిం చారు. కార్తీక మాసంలో ముఖ్యమైన పర్వదినాలలో అన్నవరం దేవస్థానం కొండపైకి విచ్చేసే భక్తులకు ఉచితంగా రవాణా సౌకర్యాన్ని తిరుమల విద్యా సంస్థల బస్సులను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా దాత తిరుమలరావుకి దేవస్థానం తరుపున కార్యనిర్వాహక ఇంజనీర్ వి.రామకృష, రవాణా విభాగం గుమాస్తా బిఎస్ఎన్.రాజు కలిసి స్వామి వారి శేషవస్త్రం, ప్రసాదం అందజేసి అభినందనలు తెలిపారు.

విద్యుత్ భారాలతో విలవిల

- సర్దుబాటు, ట్రూఅప్ పేరుతో బాదుడు
- భారాలు భరించలేమంటున్న ప్రజలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఇందన సర్దుబాటు చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై మోపిన విద్యుత్ భారాలపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ప్రభుత్వం అదనపు భారాలు మోపినందుకు ప్రజలు తిరస్కరించగా, కూటమి ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుండడం విస్మయం కలిగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకొస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది. యూనిట్ ఛార్జి పెంచకుండా ఎఫ్‌పిపిసిఎ పేరుతో అదనపు భారం వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ భారాలు మోయలేమంటూ వాపోతున్నారు. జిల్లాలో కొందరు వినియోగదారులు స్పందన ఇది..


SCNO 1523650172002601
NAME JUTTA KRISHNA..
...
NET BILL 540.66
...
OLD MF 1.0
INIT READING 0
SHORTFALL UNITS 0
DTR CODE 0515002032
FDR CODE 05213101
PHONE 9492225972
SUBSIDY FLAG NO



అసలు కంటే కొసరే ఎక్కువ...

అసలు ఛార్జీ కంటే ప్రభుత్వం వేసే కొసరు ఛార్జీలే(ఎఫ్‌పిపిసిఎ) అదనంగా ఉంటున్నాయి.డిసెంబర్‌లో 79 యూనిట్ల కరెంట్ వాడుకుంటే రూ.540 బిల్లు వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిసిఎ 219, ఎఫ్‌పిపిసిఎ2 ఛార్జి 52 మొత్తంగా అదనంగా రూ.271 చెల్లించాం. బిల్లులో సగం మొత్తం వాడుకున్న కరెంటుకు చెల్లిస్తే మిగిలిన సగం సర్దుబాటు పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారు. ఇది అన్యాయం. గత నెల 160 యూనిట్లను వాడుకున్నాము. దీనికి సంబంధించి రూ.723 బిల్లు వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిసిఎ ఛార్జి రూ.27 వేశారు.

- జె.మాణిక్యం, చాగల్లు

పెరిగింది ఒక యూనిట్ ... పెంచిన ఛార్జి రూ.95



ప్రతి నెలా మా ఇంటికి రూ.900 నుంచి రూ.950 మధ్యలోనే విద్యుత్ బిల్లు వచ్చేది,. ఈ నెల గత నెల కంటే రూ.95 అదనంగా కరెంట్ బిల్లు వచ్చింది. గత నెలలో 195 యూనిట్లకు రూ.965 బిల్లు వచ్చింది. ఈనెల 196 యూనిట్లు వాడితే రూ.1060 వచ్చింది. ఒక యూనిట్ అదనంగా కాల్చితే రూ 95 రూపాయలు బిల్లు వేస్తారా అని ప్రశ్నించింది. ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.81 అదనంగా ఈ నెల బిల్లులో కలిపారని తెలిపింది.

- గండి దుర్గాదేవి, పెద్దాపురం

ఒక బల్బు, ఫ్యానుకు రూ.620 బిల్లు

నా భర్తతో కలిసి చిన్న ఇంటిలో నివాసం ఉంటున్నాను. ఒక బల్బు, ఒక ఫ్యాను మాత్రమే ఉన్నది.ప్రతి నెలా రూ. 200 నుంచి బిల్లు వచ్చేది కాదు. కానీ ఈ నెలలో రూ.620 వచ్చింది. అదనపు చార్జీలు రూ. 88 వచ్చింది.

- కుంచె గంగ, ఈబీసీ కాలనీ, గొల్లప్రోలు



ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరలపై నియంత్రణ ఉంటుందని అందరూ భావించాం. కాని నిత్యావసరాలు సరుకులు పెరుగుతూనే ఉన్నాయి. దానికి తోడు విద్యుత్ బారాలు మోపుతున్నారు. మాకు సంబంధం లేకుండా అధిక మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారు. ఇది సరికాదు. రూ. 500 లోపు మాత్రమే బిల్లు వచ్చేది. కాని ఈ నెలలో రూ.906 బిల్లు వచ్చింది. ఎఫ్‌పిపిసిఎ రూ.297, ఎఫ్‌పిపిసిఎ రూ.106 వేశారు. మొత్తంగా రూ.403 అదనపు భారం పడింది

- ఐ.రామకృష్ణ, వినియోగదారుడు, పిఠాపురం



పెద్దాపురం మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి - పెద్దాపురం, కాజులూరు

భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. మంగళవారం మండలంలోని గోరింట, వడ్లమూరు గ్రామాల్లో రెవెన్యూ గ్రామ సభలు ప్రారంభం అయ్యాయి. గోరింటలో జరిగిన సదస్సుకు సర్పంచ్ పచ్చిపాల నేరీ కుమారి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ భూమి సంబంధమైన సమస్యలకు పరిష్కారం రెవెన్యూ సదస్సుల ద్వారా సాధ్యపడు తుందనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. తమ భూములకు సంబంధించిన వివిధ సమస్యలు, భూ వివాదాలకు సంబంధించిన సమస్యలు ఈ రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేయడం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ సదస్సులో ఆర్‌డిఒ శ్రీరమణి, తహాశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు రాజా సూరిబాబురాజు, డిప్యూటీ తహాశీల్దార్ కాంతా రావు, ఆర్‌ఐ.రమణ, ఎంపిటిసి సభ్యులు పచ్చిపాల సతీష్, టిడిపి నాయకులు పచ్చిపాల సత్తిబాబు, దొరబాబు, జనసేన నాయకులు బర్రె నూకరాజు రైతులు పాల్గొన్నారు. అలాగే కాజులూరు మండలంలోని శలపాక గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఎండోమెంట్ డిప్యూటీ కలెక్టర్ డి.భారతి పాల్గొని మాట్లాడారు. భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో తహాశీల్దార్ ఎల్.శివకుమార్, ఆర్‌ఐ వేఘేశ్వరరావు, మండల సర్వేయర్ సూర్యానారాయణ మూర్తి, సర్పంచులు పోతు గనిరాజు, నరాల సుబ్బరాజు, విఆర్‌ఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

కనిపించని పెద్దపులి జాడ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు


గాలింపు చర్యలు చేపడుతున్న అటవీ శాఖ ఉద్యోగులు

మండలంలోని బురద కోట గ్రామపంచాయతీ శివారు బాపన్నదారలో పెద్దపులి అలజడి సష్టించి లేగ దూడపై దాడి చేసి హతమార్చిన విషయం పాఠకులకు తెలిసిందే. దీంతో బురదకోట గ్రామపం చాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలు భయం గుప్పెట్లో ఉన్నారు. పెద్దపులి సంచారంతో ఇంటి నుంచి బయటికి రాలేని పరిస్థితి నెలకొంది. పులిజాడ కోసం అటవీ శాఖ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేప ట్టారు. అయితే పులిజాడ ఎక్కడ లభించడం లేదు. దారపల్లి వాటర్ పాల్ ప్రాం తంలో పులివునట్లు సమా చారం అందుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడ గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఫలితం లేకుండా పోయింది. ఆయా ప్రాంతా ల్లో అటవి శాఖా అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. పశువులను, మేకలు గొర్రెలను పొలాల్లో ఉంచవద్దని అధికారులు సూచించారు.

సానా సతీష్‌ను కలిసిన ఎంఎల్ఎ సత్యప్రభ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

టిడిపి నాయకుడు, రాజ్యసభ సభ్యుడిగా ఎంపికైన సాన సతీష్‌ను ఎంఎల్ఎ వరుపుల సత్య ప్రభ అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని సానా సతీష్ ఎంపిక మరోసారి రుజువు చేసిందన్నారు. గత ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సానా సతీష్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. అందుకు తగిన ప్రతిఫలం పార్టీ అధ్యక్షులు, సిఎం చంద్రబాబు నాయుడు ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా సతీష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా శివ, నాయకులు పర్వత సురేష్, బొద్దిరెడ్డి గోపి, గొంతెన సురేష్, యాళ్ళ జగదీష్ పాల్గొన్నారు.


సతీష్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ

రైతులపై రూ.100 అదనపు భారం

ప్రజాశక్తి - కరప


ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న వల్లు రాజబాబు

ధాన్యం తూకం ఖర్చుల నిమిత్తం రైతులు, కౌలు రైతులు అదనంగా రూ.100లను కోల్పోతున్నారని, అదనపు ఖర్చులను ప్రభుత్వమే భరించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని వలసపాకల, కొత్తూరు, యండమూరు గ్రామాల్లో ఆయన ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం అమ్ముకునేందుకు కౌలు రైతులకు కార్డు లేకపోవడంతో ప్రయివేటు వ్యక్తులకు ధాన్యాన్ని అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. 75 కేజీల బస్తాకు రూ.1730 ఇవ్వాల్సి ఉండగా రూ.1620లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని అన్నారు తద్వారా రైతులు రూ.100 కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు కార్డు ఉన్న రైతులు ధాన్యం తూకం ఖర్చుల నిమిత్తం రూ.100 కోల్పోతున్నారని అన్నారు. తక్షణమే అదనపు ఖర్చులను ప్రభుత్వమే భరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యండమూరి గ్రామ రైతులు పలివెల రాంబాబు, వల్లు లోవరాజు, పలివెల సత్యనారాయణ, పలివెల కొండ, వనుం అప్పారావు, జిత్తుక వెంకట్రావు పాల్గొన్నారు.

ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

పెద్దాపురం స్థానిక మహారాణి కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.జ్యోతిర్మయి అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జ్ డాక్టర్ దీప దైవకృప పాల్గొని మాట్లాడారు. సమాజంలో అందరికీ సమాన హక్కులు అమలు జరగటం ద్వారానే మానవహక్కులు పరిరక్షించబడతాయని అన్నారు. కుల, మత, జాతి, వర్ణ, లింగ, రాజకీయ వివక్షత లేని సమాజ నిర్మాణం కోసం మానవ హక్కులు కృషి చేస్తాయన్నారు. వ్యక్తుల సత్ప్రవర్తన ద్వారానే మానవహక్కులు పరిరక్షించబడతాయన్నారు. ఎస్ఐ వి.మౌనిక మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలన్నారు. పొలిటికల్ సైన్స్ విభాగవతి ప్రొఫెసర్ గాయత్రేశ్వరి రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల గురించి వివరించారు. ఈ సదస్సులో మనీషా కుమారి, ప్రభావతి, లక్ష్మి, లావణ్య, ఎంవి.భానుమూర్తి, న్యాయవాదులు అత్తిలి ప్రభుజి, మడికి రాంబాబు, దుర్గాప్రసాద్, గణేష్, సత్యవతి, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు. **కాకినాడ** ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్. నాయుడు మాట్లాడుతూ ప్రపంచ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం అందాలని విశ్వవ్యాప్త మానవ హక్కుల ప్రకటనను ఐక్యరాజ్య సమితి చేసిందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. ఎంఎస్ఎన్ చారిటీస్ పీజీ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.నానిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంపైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కులను తాము తెలుసుకుని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సామర్లకోట** పట్టణంలోని భవిత పాఠశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య, ఎంఇఒ-2 పి.పుల్లయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె నానిబాబు, ఎస్.రెహమాన్, జుత్తుక అప్పారావు, ఎండి.వల్లిభాష, ఎండి మున్వర్, సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కాకినాడ ఆదిత్యలో విద్యార్థికి బహుమతి అందిస్తున్న నిర్వాహకులు



పెద్దాపురంలో జరిగిన సదస్సులో మాట్లాడుతున జడ్జి దీపదైవకృప

ప్రతి రోజూ తాగునీటి పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం


నమూనాలను సేకరిస్తున్న ఉద్యోగి

మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజు మున్సిపాలిటీ ద్వారా సరఫరా జరిగే మంచినీటిలో క్లోరినేషన్ శాంపిల్స్ సేకరణ జరుగుతుందని మున్సిపల్ ఎఇ కృష్ణజీవప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు సామర్లకోటలోని సాంబమూర్తి రిజర్వాయర్ నుంచి పైపు లైను ద్వారా గోదావరి నీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు. తాగునీటికి సామర్లకోటలోనే క్లోరినేషన్ చేస్తారన్నారు. ఈ నీరు పెద్దాపురం గాటీ వద్ద ఉన్న బూస్టర్ సంప్ వద్ద టెస్టింగ్ నిర్వహిస్తారన్నారు. ఈ సంపు నుంచి పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాలకు నీటిని సరఫరా జరుగుతుందన్నారు. పట్టణ పరిధిలోని వివిధ నివాస ప్రాంతాలలో ఇంటి కుళాయిల నుంచి ప్రతిరోజు సుమారు 70 నుంచి 80 వరకు నీటి శాంపిల్స్ సేకరించి క్లోరినేషన్ టెస్టింగ్ జరుపుతారన్నారు. గోదావరి మంచినీటి సరఫరా ప్రారంభం నుంచి ఇంటి వద్దకు చేరే వరకూ నమూనాల సేకరణ టెస్టింగు నిర్వహించి నూరు శాతం సక్రమంగా ఉన్న మంచి నీటిని సర ఫరా చేస్తారన్నారు. మంగళవారం స్థానిక ఖాజా కాలనీలో శాంపుల్ టేకర్ గోవింద్ ఇంటి కొళాయిల వద్ద శాంపిల్స్ సేకరించి టెస్టింగ్ చేశారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్


గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్


క్రీడలు శారీరక, మానసిక వికాశానికి దోహదం చేస్తాయని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని పి.వెంకటాపురంలో ఉన్న పిఎం కేంద్రీయ విద్యాలయంలో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. తొలుత జాతీయ పతాకం ఆవిష్కరణ, జాతీయగీతం అనంతరం కలెక్టర్ క్రీడా జ్యోతిని వెలిగించి విద్యార్థులకు అందించారు. అనం తరం స్పోర్ట్స్ మీట్ ప్రారంభ సూచికగా కపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ క్రీడా పోటీలు విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని తీసుకు వస్తాయన్నారు. క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేయడంతో పాటు విద్యార్థుల్లోని ఒత్తిడిని తొలగిస్తాయన్నారు. విద్యార్థుల చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్ఐ) చెస్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన 10వ తరగతి విద్యార్థి సాయిగంగాధర్, కేంద్రీయ విద్యాలయం జాతీయస్థాయి షూటింగ్ పోటీల్లో 4వ స్థానంలో నిలిచిన 9వ తరగతి విద్యార్థిని ఎ.ఆశ్రీత, కేంద్రీయ విద్యాలయం రీజినల్ పోటీల్లో మొదటి స్థానం సాధించిన హాకీ క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.సోమరాజు, పిఎం కేంద్రీయ విద్యాలయ సీనియర్ ఉపాధ్యాయులు కె.విజయ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


గొల్లప్రోలులో దీక్ష చేస్తున్న ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు

కొనసాగుతున్న ఇంజినీరింగ్ వర్కర్స్ సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం, గొల్లప్రోలు

పెద్దాపురం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో తమ సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, సంఘ నాయకులు కోనాల వెంకటరమణ, బి.వీరభద్రరావు, స్వామి, ఆకుల రామకృష్ణ, సాయి పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలు పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కె.బాలచందు మాట్లాడారు. న్యాయమైన తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించాని కోరారు. ఈ కార్యక్రమంలో తలారి తాతాజీ, పడాల సూరిబాబు, తలారి సురేష్, సిద్ధా శ్రీను, మొగిలి స్వామి పాల్గొన్నారు.



ఫ్యామిలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ




మెడికవర్ ఫ్యామిలీ కార్డును ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

మెడికవర్ హాస్పిటల్స్ ప్రవేశపెట్టిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డుతో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డును కలెక్టర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి ప్రాథమిక హక్కు అని అన్నారు. మెడకవర్ హస్పిటల్స్ ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డు వల్ల మెరుగైన వైద్య సేవలు సామాన్యులకు మరింత చేరువ అవుతాయన్నారు. ఆర్థిక స్థోమత గురించి చింతించకుండా కుటుంబ సంరక్షణ, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దిశగా ఈ ఫ్యామిలీ కార్డు ఒక ముందడుగు అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం.శుభాకర రావు మాట్లాడుతూ విశ్వసనీయ ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్స్ ఇప్పుడు మెడికవర్డ్ ఫ్యామిలీ కార్డ్‌తో సామాన్య ప్రజలతో బంధాన్ని బలోపేతం చేయడానికి తాము సేవ చేసే ప్రతి కుటుంబానికి అత్యాధునిక పరికరాలు, సదుపాయాలతో, అనుభవజ్ఞులైన డాక్టర్లతో మెరుగైన ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను విస్తరించడానికి తాము కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు తమ 23 మెడికవర్ హాస్పిటల్స్‌లో ఒపి కన్సల్టేషన్‌లపై 30 శాతం తగ్గింపు, ఒపిడి పరిశోధనలపై 15 శాతం తగ్గింపు, ఐపి అండ్ డే-కేర్ సేవలపై 10 శాతం తగ్గింపు (ఫార్మసీ, వినియోగ వస్తువులు మినహా), బీమా కార్పొరేట్ అడ్మిషన్ల కోసం వైద్యేతర సేవలపై 50 శాతం తగ్గింపు, 10 కిమీ లోపు ఉచిత అంబులెన్స్ పికప్, డ్రాప్, హోమ్ కేర్ సేవలపై 30 శాతం తగ్గింపు (ఫార్మసీ మినహా), రూ.5000 కంటే ఎక్కువ బిల్లులకు ఫార్మసీపై 20 శాతం తగ్గింపు, హెల్త్ చెకప్స్‌పై 10 శాతం తగ్గింపు పొందవచ్చన్నారు. ఈ కార్డ్ గరిష్టంగా నలుగురు కుటుంబ సభ్యులను కవర్ చేస్తుందన్నారు. మెడికవర్‌లో ఖర్చు చేసే ప్రతి 1000కి ఒక్కో పాయింట్‌కి ఒక రూపాయి చొప్పున రీడీమ్ చేసుకోగలిగే ఫ్యామిలీ రివార్డ్‌లను అందిస్తుందన్నారు. లబ్ధిదారులు పేరు, వయస్సు, చిరునామా, ఫోన్ నంబర్, బ్లడ్ గ్రూప్ వంటి వివరాలను అందించడం ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. దీని తర్వాత ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్‌తో కూడిన డిజిటల్ కార్డ్ వెంటనే వాట్సాప్ ద్వారా జారీ చేయబడుతుందన్నారు. అనంతరం ఫిజికల్ నమోదు చేయబడిన చిరునామాకు కార్డ్‌లు అందించబడతాయి అని తెలిపారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ మార్కెటింగ్ హెడ్ ఎన్.నాగరాజు మాట్లాడుతూ మెడికవర్డ్ కార్డుతో ఎక్కడ ఉన్నా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఏటిగట్టుపై ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - తాళ్లరేవు


ఆక్రమణలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

కోరంగి పంచాయతీ సీతారామపురం ఆత్రేయ పాయ ఏటిగట్టుపై ఉన్న ఆక్రమణలను పంచాయతీ అధికారులు మంగళవారం తొలగించారు. ఏటి గట్టుపై సుమారు 9 మంది ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన పాంచాల రేవులతో సహా ఆక్రమించి రేకులు షెడ్లు, తాటాకుల షెడ్స్ నిర్మించారని పంచాయతీ కార్యదర్శి విజెవి.రమణ విలేకరులకు తెలిపారు. స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు పోలీసులు, రెవెన్యూ అధికారులు సహకారంతో ఆక్రమణలు తొలగించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 5 కార్యదర్శి డేవిడ్‌రాజు, విఆర్‌ఓలు శ్రీను, సూర్యనారాయణ, మహిళా పోలీసులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మురారి గ్రామంలో మంగళవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవిబి.అర్జునరావు తెలిపారు. ఈ దాడుల సందర్భంగా ఒకరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో నాలుగేళ్ల జైలు

ప్రజాశక్తి - గోపాలపురం

చోరీ కేసులో నేరం రుజువు కావడంతో నిందితునికి నాలుగేళ్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం వంకబొత్తప్పగూడెం గ్రామానికి చెందిన పట్టెం కిషోర్ మండలంలోని రాంపాలెం గ్రామంలో ఈ ఏడాది మే 28న ఓ ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈమేరకు ఎస్ఐ కె.సతీష్‌కుమార్ కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో జడ్జి జైలుశిక్ష, జరిమానా విధించారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సబ్‌స్టేషన్ స్థలం పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని దుర్గాడ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎపిఇపిడిసిఎల్ డిఇ ఎడివిఎస్.ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు త్వరలోనే విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో సర్పంచ్ పంపన సుబ్బలక్ష్మి, వైస్ సర్పంచ్ సూర్యచంద్రరావు, విద్యుత్ శాఖ ఎఇ రామచంద్రరావు, గొల్లపల్లి గంగ ఈశ్వ రావు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ వేగుళ్లకు పుష్పగుచ్ఛం ఇస్తున్న కుడుపూడి

ఎంఎల్ఎ వేగుళ్లను కలిసిన కుడిపూడి

ప్రజాశక్తి - మండపేట

రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు మండపేట టిడిపి కార్యాలయంలో అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్లకు సత్తిబాబు పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులై తొలిసారి మండపేట నియోజకవర్గం నకు విచ్చేసిన సత్తిబాబును ఎంఎల్ఎ వేగుళ్ళ దుశ్శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, కుక్కల రామారావు, నామాల చంద్రరావు,బొక్కా రామకష్ణ, పితాని శ్రీనివాస్, మేడిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

దాడులు అరికట్టాలని వినతి

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సిపిఐ రాజోలు ఏరియా కార్యదర్శి దేవా రాజేంద్రప్రసాద్ కోరారు. ఈ మేరకు మంగళవారం సఖినేటిపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద మణిపూర్‌లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

వాడపాలెంలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట మండలం వాడపాలెం గ్రామం సి డబ్ల్యు ఎస్ గ్రౌండ్ లో జరిగిన మండల పాస్టర్స్ ఐక్య గ్లోరియస్ క్రిస్మస్ వేడుకలకు స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శమని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, త్సామా బాబు, బూసి జయలక్ష్మి, భాస్కరరావు, బండారు బులితాత, బండారు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని మంగళవారం మలికిపురం మండలం లక్కవరానికి చెందిన అదుర్తి శివాజి వెంకటరమణ కుటుంబ సభ్యులు అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,116 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ సతీష్ రాజు తెలిపారు వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటమును బహుకరించారు.

హామీలను వెంటనే అమలు చేయాలి: బొత్స



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నేత బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సూర్యకళా మందిరంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు అధ్యక్షతన వైసిపి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ కూటమి పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని లేకుంటే తమ నాయకుడు జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈనెల 13న పెట్టుబడి సాయం రూ.20వేలను రైతుల ఖాతాల్లో జమ చేయాలని జడ్పి సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, రైతులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని 27వ తేదీన పోరాటం చేయాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల కోసం జనవరి 3వ తేదీన కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేయాలని, అందుకు నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో పట్టుకున్న రేషన్ బియ్యం సాక్షాత్తూ టిడిపి నేతది కాదని మంత్రి చెప్పగలరా? అని ప్రశ్నించారు. గతంలో వైజాగ్‌కు 25 వేల కేజీల మాదకద్రవ్యాలు వచ్చాయని చెప్పారని, అవి డ్రగ్స్ కాదని తేల్చారని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మ ఇజ్రాయిల్, అనంత ఉదయభాస్కర్, జడ్‌పి ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాల్, ముద్రగడ్డ పద్మనాభం, వంగా గీత, దాట్లవూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు, గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరి, జ్యోతుల చంటిబాబు, గూడూరి శ్రీనివాస్, చింతా అనురాధ, యనమల కృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర అలవాట్లతో రోగాలకు అడ్డుకట్ట



సమావేశంలో మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ రమేష్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారానే రోగాలకు అడ్డుకట్ట వేయవచ్చునని ఇన్‌ఛార్జ్ డిఎంహెచ్ఒ ఆర్.రమేష్ అన్నారు. మంగళవారం భీమా భాయి మహిళా మండలి ఆధ్వర్యంలో రోగ నిరోధక శక్తి పెంపుదలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా మందులు వాడుతూ, పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకుంటూ, సంతోషంగా జీవించడం ద్వారా రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చునని అన్నారు. ఫిజియోథెరపిస్ట్ వై.చక్రధర్ పలు విషయాలపై అవగాహన కల్పించారు. డబీమాబాయి మహిళా మండలి ప్రాజెక్టు డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందజేసే వైద్య సేవలను, ఎఆర్‌టి మందులు వాడే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా 45 మందికి పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిశా, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ కెవిఆర్.శైలజ, జిల్లా సూపర్‌వైజర్ ఎ.బుజ్జిబాబు, మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ కోఆర్డినేటర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

టీచర్ పద్మజకు సేవా భూషణ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న టీచర్ పద్మజ దంపతులు

ప్రజాశక్తి - సామర్లకోట

ఉప్పాడ కొత్తపల్లి జడ్‌పి బాలుర పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుని యాళ్ల పద్మజకు సేవా భూషణ్ అవార్డు లభించింది. మంగళవారం కాకినాడ డి కన్వెన్షన్ హాల్లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీచర్ యాళ్ల పద్మజ, హెచ్‌ఎం నల్లం అచ్యుత రామచంద్రమూర్తి దంపతులను జిల్లా జడ్జి వసంత్‌కుమార్ చేతుల మీదుగా సేవా భూషన్ అవార్డుతో సత్కరించారు. విద్యారంగం, సామాజిక సేవా రంగంలో ఉపాధ్యాయిని పద్మజ అందిస్తున్న సేవలను జడ్జి వసంతకుమార్, హ్యూమన్ రైట్స్ నేషనల్ ఫౌండర్ ఛైర్మన్ బోడపాటి దాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి బామిరెడ్డి కొనియాడారు. అవార్డును అందుకున్న పద్మజను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు, కేరళ, కర్ణాటక, పుదుచ్చేరి, ఒడిసా రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులను సత్కరించారు.

'ముదునూరి' సేవలు అభినందనీయం



ముదునూరిని సత్కరిస్తున్న పాస్టర్లు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి నాయకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు సేవలు అభినందనీయమని పలువురు అన్నారు. మంగళవారం మండల పాస్టర్ల ఫెలోషిప్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయనను ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మురళీకృష్ణంరాజు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ మండలంలో పాస్టర్ల ఫెలోషిప్ సభ్యులకు నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్.సామ్యూల్, జె.జాన్‌సామ్యూల్, వల్లూరి సత్యం, కృపావరం, ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ధనలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న ధనలక్ష్మి

ప్రజాశక్తి - సామర్లకోట

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలుగా తాళ్లరేవు మండల సమాఖ్య అధ్యక్షురాలు పి.ధనలక్ష్మి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక టిటిడిసి శిక్షణా కేంద్రంలో జిల్లా సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక ఇన్‌ఛార్జ్, ప్రాజెక్టు డైరెక్టర్, ఆర్‌డిఒ కె.శ్రీరమణి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో జెండర్ సమస్యపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా లన్నారు. అనంతరం జెడ్ఎస్ అధ్యక్షురాలు జె.కాంచన అధ్యక్షతన నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షురాలుగా పి.ధనలక్ష్మి, కార్యదర్శిగా యు.నాంచారమ్మ, కోశాధికారిగా కె.రత్నం, ఉపాధ్యక్షులుగా బి.చంటమ్మ, సంయుక్త కార్యదర్శిగా జిఎంఎస్ నుంచి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు టి.బాబురావు, విబిఆర్.రాయ్, కేశవరావు, వెంకటేశ్వరరావు, పద్మావతి, మండల సమాఖ్యల నాయకులు పాల్గొన్నారు.

'నల్లపాడు' మహాగర్జన జయప్రదానికి పిలుపు



ఎస్.యానాంలో కార్మికులతో మాలల మహాగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న రఘుబాబు, నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న గుంటూరులోని నల్లపాడులో తలపెట్టిన మాలల మహాగర్జనకు తరలిరావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో పలుచోట్ల పోస్టర్లను నాయకులు మంగళవారం ఆవిష్కరించారు.

ఉప్పలగుప్తం: రాజ్యాంగ విరుద్ధమైన ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అఖిలభారత మాల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 15న గుంటూరు నల్లపాడులో మాలల మహా గర్జన నిర్వహించనున్నారు. ఈ మహాగర్జనకు తరలిరావాలని ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు పిలుపునిచ్చారు. ఎస్.యానాం రవ్వ చమురుక్షేత్రం యాజమాన్య సంస్థ వేదాంత కంపెనీ మాల ఉద్యోగుల సమావేశం మంగళవారం ఆ గ్రామంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రఘుబాబు మాట్లాడుతూ దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకు పాలక పార్టీలన్నీ వర్గీకరణ పేరుతో మాల, మాదిగలను విడదీస్తున్నాయన్నారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న మాలల మహాగర్జనను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మాలల మహాగర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు పొలమూరి మోహన్‌బాబు, రేవు తిరుపతిరావు, పెట్టా మురళీకృష్ణ, పొలమూరి కాటయ్య, ముత్తా బత్తుల శ్రీను, దారా షీలా, జొన్నాడ మహాలక్ష్మి, దారా ప్రసన్న, నూకపెయ్యి సత్యనారాయణ, కాశి చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం:** గుంటూరులో ఈ నెల 15నిర్వహించే మాలల మహా సింహ గర్జన సభకు తరలి వచ్చి విజయవంతం చేయాలని అఖిల భారత జెఎసి మాల మహానాడు ఆధ్వర్యంలో పిలుపు నిచ్చారు. మంగళవారం టి.కొత్తపల్లి సమావేశం రేవు శ్రీను అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ముందుగా పలు గ్రామాల్లో ఉన్న మాల మహానాడు నాయకులను, కార్యకర్తలను కలుసుకున్నారు.నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎస్‌సి వర్గీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న ఆందోళనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మాలలు భారీ బహిరంగ సభలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డి గౌతమ్, మట్టా గగన వీరుడు, దుక్కిపాటి సత్యనారాయణ, కాశి శోభనబాబు, రామకృష్ణ, ఎంఎకె. భీమారావు, జల్లి శ్రీను, కట్టా శ్రీను, పెయ్యల పరసరాముడు, యలమంచిలి వాసు, మోర్త వీరాఘవులు పాల్గొన్నారు. **రాజోలు:** డిసెంబర్ 15న గుంటూరు లో జరిగే మాలల మహాసభకు రాజోలు నియోజకవర్గం నుండి మాలలు వేలాదిగా తరలిరావాలని దళిత ఐక్య వేదిక కన్వీనర్ ఇసుకపట్ల రఘుబాబు పిలుపునిచ్చారు.మంగళవారం రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనం సభ రాజోలు జేఏసీ అధ్యక్షులు మట్టా సురేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇసుకపట్ల రఘుబాబు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేకంగా జరుగుతున్న ఎస్‌సి వర్గీకరణను రాష్ట్ర వ్యాప్తంగానున్న మాలలు వ్యతిరేకిస్తున్నారన్నారు. గుంటూర్లో జరిగే మాలల మహాసభలో మాలల సత్తా ఏమిటో తెలియచేస్తామన్నారు. కులగణన జరగకుండా వేసిన ఏకసభ్య కమిషన్ ను వ్యతిరేఖిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చింతలపల్లి గ్రామ మాల యువతకు బత్తుల మురళీకృష్ణ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జెఎసి అధ్యక్షులు చింతా రాజబాబు, వైస్ ఎంపిపి పొలుమూరి శ్యాంబాబు, గౌరవ అధ్యక్షులు విప్పర్తి సాయిబాబు, బొంతు మణిరాజు, చింతలపల్లి ఎస్‌సి సంఘ అధ్యక్షులు గెడ్డం సత్యనారాయణ, డొల్లా జాన్ మార్టిన్, సర్పంచులు నక్కా రామారావు, గెడ్డం తులసీ భాస్కర్, రేవు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.**ముమ్మిడివరం:** ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15న జరిగే చలో గుంటూరు మాలల సింహగర్జన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని ముమ్మిడివరం నియోజకవర్గ మాలల జెఎసి పిలుపునిచ్చింది. నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ కన్వేన్షన్ హాలు నందు మంగళవారం జెఎసి నాయకుడు జేమ్స్ పాల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం చలో గుంటూరు పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాలుగు మండలాల మాల మహానాడు నాయకులు, ఉద్యోగులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధునికి పండ్లు అందజేస్తున్న రమణ

పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ మిషన్ స్టేట్ మీడియా సెక్రెటరీ కేసనకుర్తి రమణ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో బిక్షుకులకు పండ్లు, రొట్టెలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మిషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి.వీరబాబు, సభ్యులు వడ్లమూరి శేఖర్, కరణం రమేష్ పాల్గొన్నారు.

కోనసీమ జిల్లాలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం



కాట్రేనికోనలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ సదస్సుల్లో పాల్గొన్నారు.

ముమ్మిడివరం భు సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. మండలం లోని కొత్తలంక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం వి సుబ్బలక్ష్మి అధ్యక్షతన మంగళవారం మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, ఆర్‌డిఒ కె. మాధవి, మండల ప్రత్యేక అధికారి, డిసిఒ మురళీ కష్ణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన:** చెయ్యరు గ్రామంలో రెవెన్యూ సదస్సులను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి కె.వెంకటరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సునీల్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ జగదీష్ తదిర అధికారులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** మండలం లోని కె.జగన్నాథపురం, పోతుకురు గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ రెండు గ్రామాలలో 18 భూ సమస్యల అర్జీలు స్వీకరించామన్నారు. కార్యక్రమంలో కె జగన్నాధపురం సర్పంచ్ మెడిశెట్టి ఉషారాణి, శ్రీనివాస్, పోతుకురు సర్పంచ్ యస్ సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** రెవెన్యూ సదస్సుల ద్వారా దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి పి. గన్నవరం ఎడిఎ రామ్మోహన్రావు సూచించారు బి దొడ్డవరంలో సర్పంచ్ చెల్లిబోయిన శివరామ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలు సంబంధించి అర్జీలు స్వీకరించారు అనంతరం రెవెన్యూ సదస్సులపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ వై వి.సుబ్రహ్మణ్యాచార్యులు, ఎంపిటిసి సభ్యుడు వాసంశెట్టి వెంకటరమణ, పసుపు లేటి మహాలక్ష్మీరావు, ఆర్ ఐ, విఆర్‌ఒలు, సానికులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం:**గ్రామాలలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ టి.రాజేశ్వరరావు అన్నారు. వాడపల్లి గ్రామంలో నోడల్ అధికారి ఎ.రామారావు అధ్యక్షతన జరిగిన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం డిసి నల్లం చక్రధర రావు, రిజిస్టర్ ఎం.రత్నకుమార్, ఆర్ఐ భాను, విఆర్ఒ శ్రీనివాస్, వాడపల్లి లొల్ల సర్పంచులు పి.బాబురావు, కాయలు జగన్నాథం పాల్గొన్నారు. **ఆలమూరు:** రెవిన్యూ సంబధిత సమస్యలతో పాటు అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు మండల ప్రత్యేక అధికారి కె.నాగేశ్వరరావు, తహసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు అన్నారు. పినపళ్లలో రెవెన్యూ సదస్సు సర్పంచ్ సంగిత సుభాష్, ఎంపిటిసి సభ్యుడు పెదిరెడ్డి పట్టాభిల సమక్షంలో నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి కె.నాగేశ్వరరావు, తహశీల్దార్ కె.జె.ప్రకాష్ బాబు రైతుల నుండి వారు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్ఐ టి.రామా యమ్మ, మండల సర్వేయర్ ప్రభావతి, కార్యదర్శి వి.వేణి తదితరులు పాల్గొన్నారు. **రాజోలు:** కూనవరం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ప్రత్యక అధికారి వి.శివ శంకర ప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు .ఈ సదస్సులో 65 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో రాజోలు తహసీల్దార్ ఎన్.ఎస్.ఎస్.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి రజిని, డ్వాక్రా ఎపిఎం వర్మ తదితరులు పాల్గొన్నారు.**ఉప్పలగుప్తం:** మండల కేంద్రమైన ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం తహశీల్దార్ విఎస్.దివాకర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో వివిధ భూ సమస్యలపై 46 అర్జీలను అధికారులకు అర్జీదారులు అందజేసి సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సదస్సులో సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, వానపల్లిపాలెం సర్పంచ్ నల్లా వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి ఎం,ఎ,షంషీ, భూ రీ సర్వే డిటి సుబ్రహ్మణ్యం, ఎంఆర్ జి.లలిత, వి ఆర్ ఒలు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** టేకి సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ గ్రామసభలో తహశీల్దార్ పి.చిన్నారావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డిఎల్‌డిఒ కామేశ్వరరావు, డిటి జానకి రామయ్య, ఆర్ఐ అర్జమ్మ, విఆర్‌ఒలు తదితరులు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** మండలంలోని అంబిక పల్లి అగ్రహారంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో రామచం ద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల పాల్గొని ప్రసంగించారు. రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు కె.గంగవరంలో రెండు, రామచంద్రపురం లో ఒకటి మండపేటలో 2, కపిలేశ్వరపురం ఒకటి రాయవరం ఒకటి మొత్తం 7 చోట్ల రెవెన్యూ సదస్సులు జరిగాయని 65 ఫిర్యాదులు అందయని ఈ సందర్భంగా ఆర్‌డిఒ వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సలీం, తహశీల్దార్ ఇన్‌ఛార్జ్ మాధురి, ఇఒపిఆర్‌డి సెలెట్ రాజు పాల్గొన్నారు.